# KP Significators and Their timing

## <u>కె పి పద్ధతి లో భావఫలితాలను జాతకునికి అందచేయు గ్రహలు: వాటి సమయము తెలుసుకొనుటకు – సూచనలు</u>

1.ఒక గ్రహము ఏ నక్షత్రములో ఉన్నదో ఆ నక్షత్రాధిపతి యొక్క ప్రతినిధి (యెజంటు) గా పనిచెయును.
2 అనగా ప్రతి గ్రహమునకు మూడు నక్షత్రాల అదిపత్యము గలదు.
3. భావఫలితాలను జాతకుడు పొందు విధము తెలుసుకొనుటకు గమనించవలసినది - యేమనగా - ఒక గ్రహము తన భావధిపత్యముతొ ఇవ్వవలసిన ఫలితాలను తన నక్షత్రాలలో స్థితిపొందిన గ్రహాల దశా-భుక్తి వగైరా సమయాలలో జాతకునికి అందచెయును.
4. ఇందువల్ల తెలుసుకొనవలసినది-జాతకుని కి భావఫలితాలు అందచేయు విషయములో - భావాధిపతి కంటె వాని నక్షత్రములలో స్థితిపొందిన గ్రహము పాత్రయే ముఖ్యము.
5. ప్రతి భావాధిపతికి మూడు నక్షత్రాల పై ఆధిపత్యము ఉండును.ఆ మూడు నాక్షత్రాలలోనూ యె గ్రహము లెకున్నచొ ఆ భావాధిపతియే తనభావఫలితాలను తన దశా, భుక్తి కాలాలలో ఇచ్చును..

<u>**సూక్ష్మముగా చెప్పుటకు**</u> **-** యెదెని భావఫలితము పొందు సమయము గుర్తించుటకు గాను – ఆభావాధిపతి యొక్క నక్షత్రాలలో స్థితిపొందిన గ్రహాల దశ-భుక్తి కాలలను పరిశీలించాలి.

---

**భావ ఫలితాలను ఇచ్చు గ్రహలను నిర్ణ ఇంచుటకు సూచనలు.**
**(ప్రతి భావానికి శిగ్నిఫికెటర్స్ ను శెలక్టు చెయుట)**
1. మొదలుగా - యె భావానికైతే ఫలితాలను తెలుసుకొవాలనుకొన్నామొ అయా సంగతులకు అనుకూల భావాలను మరియు ప్రతికూల భావాలనూ నిర్ణ ఇంచుకొవాలి. ఉదహరణకు- వివాహవిషయాలలో- అనుకూల భావాలు - 2,7,11 అవగా ప్రతికూల భావాలు 4,6,10 గా వున్నవి.
2, తదుపరి - అ భావస్ఫుటముయొక్క- సబ్ లార్డ్ ను గుర్తించాలి.
3.అట్టి సబ్ లార్డ్ కు గాని - ఆ సబ్ లార్డ్ ఉన్న నక్షత్రాధి పతికి (స్టార్ లార్డ్ ఆఫ్ సబ్ లార్డ్ ) గాని అనుకూల భావాలతొ సబంధమున్నచొ ఆ భావాలఫలితాలను ఆ జాతకుడు పొందగలడు .

4.అటుల కాక - ప్రతికూల భావాలతో సంబంధమున్నచో ఆ భావ ఫలితాలను ఆ జాతకుడు పొందలేడు .

5.మరొక రీత్యా అనుకూల మరియు ప్రతికూల భావాలతో సంబంధమున్నచో జాతకుడు మిశ్రమ ఫలితాలను పొందును .

6.ప్రతి భావముయొక్క ఫలితాలను ఇచ్చు గ్రహాలను (శిగ్నిఫికటొర్స్ ) ను గుర్తించాలి.

7.ఇందులకు ఈదిగువన ఇచ్చిన క్రమములొ గ్రహములను జాతక చక్రము నుండి గ్రహించాలి.

ఎ) భావదిపతి (భావలార్డ్ - బి.ఎల్)

బి)భావాధిపతి యొక్క నక్షత్రాలలొన్న గ్రహాలు

(ప్లానెట్స్ ఇన్ ది కన్స్టలెషన్స్ ఆఫ్ భావలార్డ్ -పి.సి.బి.ఎల్)

సి )భావస్తితిపొందిన గ్రహాలు (ఆక్యుపెంట్స్ ఒఫ్ ది భావ.-ఒసిసి.)

డి)భావస్తితిపొందిన గ్రహాల యొక్క నక్షత్రాలలొని గ్రహాలు.

(ప్లానెట్స్ పొజిటెడ్ ఇన్ ది కాన్స్టెలెషన్స్ అఫ్ ది ఆక్యుపెంట్స్ - పి.సి.ఒ)

**పై నాలిగింటి లొ అత్యంత బలమైనది (డి)గాను తదుపరి క్రమముగా(సి ),(బి) లనూ చివరిగా(అ)గానూ గుర్తించాలి.**

తదుపరి బలమైనవి ఆయా భావములపై ద్రుష్టి గల గ్రహాలు.